


ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం 31-1-2026 | పేజీలు: 16





9లో

# చివరి రోజు నామినేషన్ల జాతర..

**10 మున్సిపాలిటీలు, మంచిర్యాల కార్పొరేషన్‌లో ముగిసిన పర్వం**

**ర్యాలీగా వెళ్లి దాఖలు చేసిన అభ్యర్థులు**

**వరుస చేరికలతో మున్సిపల్ పోరులో జోరు పెంచిన బీఆర్ఎస్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 10 మున్సిపాలిటీలతో పాటు మంచిర్యాల కార్పొరేషన్‌లో శుక్రవారం నామినేషన్ల జాతర కనిపించింది. కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు చివరి రోజైన శుక్రవారం డప్పుచప్పుళ్ల నడుమ మద్దతుదారులతో ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్లు వేశారు. మంచిర్యాల పట్టణంలో పాత మంచిర్యాల, చున్నంబట్టి వాడ, కాలేజీ రోడ్డు, బైపాస్ రోడ్డు ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ ర్యాలీలు తీశారు. పాత మంచిర్యాల 14, 50 డివిజన్‌లలో నిర్వహించిన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పాల్గొన్నారు. చెన్నూర్ మున్సిపాలిటీతో పాటు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలోనూ పలు వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి ర్యాలీగా వెళ్లారు. బెల్లంపల్లి, లక్షెట్టిపేట మున్సిపాలిటీ ల్లోనూ చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల్లో నామినేషన్ల కోలాహలం కనిపించింది. నిర్మల్ జిల్లాలో నిర్మల్, భైంసా, ఖానాపూర్, ఆదిలాబాద్ మున్సిపాలిటీలో చివరి రోజు పెద్దమొత్తంలో నామినేషన్లు దాఖలయ్యాయి.

# క్రీడలతోనే సమగ్ర వికాసం

**బోథ్‌లో ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్2026**

**బోథ్, జనవరి 30, (ప్రజా జ్యోతి)**

క్రీడలు విద్యార్థులలో క్రమ శిక్ష ణను పెంపొందించ డమే కా కుండా మానసిక, శారీరక దృఢ త్వాన్ని కలిగిస్తాయని ఆదిలా బాద్ ఎంపీ గోడం గణేష్ అన్నా రు. బోథ్ లోని సాంఘిక సంక్షే మ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన 'జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్2026' శుక్రవారం ఘనంగా ముగిసిం ది. ఈ ముగింపు వేడుకలకు ఎంపీ గోడం నగేష్‌తో పాటు బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జి ల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీ డీ ఏ పీఓ యువరాజ్ మర్మాట్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు.

**ప్రతిభకు పదును పెట్టాలి: ఎంపీ గోడం నగేష్**

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉం దని, ఇలాంటి క్రీడా వేదికలు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడతాయ ని అన్నారు. క్రీడలు కేవలం వి నోదం కోసం మాత్రమే కాదని, అవి విద్యార్థులలో ఆత్మవిశ్వా సాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నా రు. జిల్లా స్థాయి నుంచి జాతీ య స్థాయి వరకు ఎదిగేలా క్రీ డాకారులు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థినీలు చదువుతో పాటు సమానంగా క్రీడల్లోనూ రాణిం చి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. బోథ్ ప్రాంత విద్యార్థులు రా ష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణ మన్నారు. క్రీడాకారులకు అవ సరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనకు ప్రభు త్వం కట్టుబడి ఉందని తెలిపా రు. ప్రతి విద్యార్థిని క్రీడా స్ఫూర్తి తో ముందుకు సాగి తనలోని ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు. ఽచదువుతో పాటు క్రీడలు వి ద్యార్థుల సమగ్ర వికాసానికి కీలకమని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్ల ను ధైర్యంగా ఎదుర్కొనే శక్తి క్రీ డల ద్వారా లభిస్తుందని చె ప్పారు. బాలికలు అన్ని రంగా ల్లో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ క్రీడల్లో విజయం సాధిం చిన విద్యార్థినులకు మెడల్స్, ట్రోఫీలు, బహుమతులు అంద జేశారు.ముగింపు వేడుకల ప్రా రంభంలో విద్యార్థినులు ప్రద ర్శించిన సాంస్కృతిక నృత్యా లు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రీడా ప్రాంగ ణం ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది. అనంతరం ముఖ్య అతిథులను అధికా రులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్స య్య, అదనపు కలెక్టర్లు శ్యామ లదేవి, రాజేశ్వర్, వివిధ శాఖ ల అధికారులు, ప్రజాప్రతినిధు లు, ఉపాధ్యాయులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.



# నేటి నుండి నర నారాయణుడి జాతర- జాతరకు ముస్తాబైన ఆలయం

**భక్తుల కోరికలు తీర్చే నర నారాయణుడు**

**జన్నారం,జనవరి30(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో గోదావరి నది తీరాన స్వయంభుగా వెలిసిన నర నారాయణుడు భక్తులు కోరిన కోరికలు తీర్చే మహిమాన్విత దేవుడిగా కొలుస్తారు. ఆలయ 41 వ వార్షికోత్సవ సందర్భంగా నేటినుండి ఫిబ్రవరి 2 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నర నారాయణస్వామి దేవస్థాన 41 వ వార్షికోత్సవ వేడుకల కోసం ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానుండే కాకుండా ఇతర జిల్లాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.



**వేడుకలలో భాగంగా**

1)30వ తేదీ శనివారం రోజున ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు

2)1వ తేదీ ఆదివారం పౌర్ణమి రోజున 108 దంపతులచే(27 హోమా గుండాలు) గీతా హవనం

3) 2వ తేదీ సోమవారం రోజున నర నారాయణ స్వామి రథోత్సవం, అగ్గిమల్లన్న బోనాలు,అగ్ని గుండాలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కలమడుగు ఆలయ ప్రత్యేకత కృష్ణార్జునులు కొలువుదీరిన హిమచల్ ప్రదేశ్ లోని బద్రీనాథ్ ఆలయం దేశంలోనే మొదటిది కాగా,జన్నారం మండలంలోని కలమడుగు నర నారాయణస్వామి దేవాలయం దేశంలోనే రెండవదిగా పేరుగాంచింది. చోళుల కాలంలో నిర్మించిన ఈ దేవాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో , 1985 జూన్ 7న భక్తుల సహకారంతో తిరిగి పునర్నిర్మించారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 41 వ వార్షికోత్సవ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి స్వదేష్ రావు, సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్ ,గౌరవ అధ్యక్షుడు కాకేరి నరసయ్య,జొన్నల శంకర్,రాజా నరేంద్ర శర్మ కమిటీ సభ్యులు తెలిపారు.

**మహిమాన్వితుడు నర నారాయణుడు.రాజా నరేంద్ర శర్మ .అర్చకులు**

కలమడుగు గోదావరి నది సమీపంలో వెలసిన నర నారాయణస్వామి మహిమాన్వితుడని, భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమని అందుకే భక్తులు పెద్ద ఎత్తున ఆ దేవుడిని కొలుస్తారని అన్నారు. 41 వ వార్షికోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు.

# మీ హక్కులు తెలుసుకోండి ప్రశ్నించండి! ప్రతి సమస్యకు మార్గం,పరిష్కారం కాకపోదు

**చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి:సర్పంచ్ బాపూజీ**



**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహార్లే బాపూజీ ప్రజల మన్నలనలు పొందుతున్నారు.నిత్యం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలను కనుక్కుని ప్రజలకు బరోసాన్ని ఇస్తున్నారు.తాను గెలుపొందిన నాటి నుంచి గ్రామాభివృద్ధికి ఆరాట పడుతూ, పలు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరు పాటు పడాలని, సహకరి ంచాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు హక్కులు తెలుసుకోండి, ప్రశ్నించండని,చట్టాలపై ప్రజలందరూ, ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహార్లే బాపూజీ సూచించారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, సివిల్ రైట్స్ డే కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు.. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ యువతి, యువకులు, ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతోపాటు తక్షణమే తమకున్న సమస్యలపై స్పందించాలన్నారు. సంబంధించిన అధికారులకు ఫిర్యాదులు చేయాలన్నారు. తమ హక్కులు తమరి బాధ్యత అన్నారు. ఎటువంటి చిన్నాపెద్దా ప్రభుత్వ సంక్షేమ పథకాల తదితర వివరాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ సభలో పాల్గొని పంచాయతీ అభివృద్ధిని చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ప్రజలు మన్నితిని విని రహదారిపై ఉన్న గుంతలు మొరంతో పూడ్చడం జరిగిందన్నారు. రహదారి అంతా గుంతలమయంగా అధ్వాన్నంగా వుండటంతో తానే చలించిపోయానన్నారు. రహదారికి ఇరువైపులా ప్రయాణిస్తున్న వారికి, వాహనదారులకు ప్రమాదకరమైన అడ్డుగా ఉన్న చెట్లను సైతం ప్రజల వినతి మేరకు జేసిబితో తొలగించడం జరిగిందని ప్రజలు,పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇలా ప్రతిఒక్కరు తమ సమస్యలను అధికారుల,తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. అప్పుడే ప్రజల సమస్యలు పరిష్కరానికి మార్గం వెతుకెందుకే సులభతరమైన పని అవుతుందన్నారు. తమ సమస్యలను, తమ హక్కులను తామే చెప్పుకొక పోతే ఎలా తీరుతాయని అన్నారు. ప్రతి సమస్యకు మార్గం ఉంటుందని, అది పరిష్కారం కాకపోదాని ప్రజలకు బరోసాన్ని, నమ్మకాన్ని కల్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ మొహార్లే బాపూజీ, తహాశీల్దార్, ఎంపీడీవో,వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ నైతం మంగు శ్రీకారం

**మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ**

**తిర్యాని జనవరి 30 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా, పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా తలండి గ్రామ పంచాయతీ సర్పంచ్ నైతం మంగు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మండలంలోని అమీన్ గూడ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఖూ) ఆవరణలో విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల పనులకు ఆయన భూమి పూజ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ముఖ్యంగా పారిశుద్ధ్య విషయంలో రాజీ పడకుండా, విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్ల సౌకర్యాన్ని త్వరలోనే భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో పులి కొమురయ్య, ఎలుగతి వెంకటేశం, పులి అర్జున్ బొడ్డు సాయి, పెట్టాం శేఖర్, దుస్స మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె హరిత

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 30 ప్రజా జ్యోతి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని కొమురం భీం ఆసిఫాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం. 13 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత రాజ్యస మండలాధికారి లోకేశ్వర్ రావు తో కలిసి ప్రారంభించారు మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన ఎన్నికల వ్యయం ను లెక్కించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి వై సంపత్ కుమార్ కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు



# పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు - పేరం శ్రీనివాస్**



**జన్నారం,జనవరి30(ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని సర్పంచుల ఫోరమ్ జన్నారం మండల అధ్యక్షుడు,కామన్ పెల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడుతూ నిధుల కొరత వల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు లేక గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన కష్టంగా మారిందని,మురుగు కాలువల శుభ్రత,మురుగు కాలువల నిర్మాణం,త్రాగు నీరు,వీధి దీపాల నిర్వహణ వంటి అత్యవసర పనులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

**సర్పంచుల ఆర్థిక ఇబ్బందులు:**

గతంలో సొంత నిధులు వెచ్చించి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో సర్పంచులు అప్పుల పాలవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

**పారిశుధ్య కార్మికుల వేతనాలు:**

పంచాయతీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించలేకపోతున్నామని, దీనివల్ల గ్రామాల పారిశుధ్యంపై ప్రభావం పడుతోందని తెలిపారు.

**ప్రభుత్వానికి విన్నపం:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఇతర పెండింగ్ బిల్లులను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో సర్పంచులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేరం శ్రీనివాస్ హెచ్చరించారు.

# చిన్న అరటిపల్లిలో కొలువుదీరిన అడవి తల్లులు

**జాతరలో వెల్లువెత్తిన భక్తజనసందోహం**

**అమ్మవార్లను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్**



**తిర్యాని, జనవరి 30( ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ చిన్న అరటిపల్లి స్టేజ్ వద్ద శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవం కనులపండువగా సాగుతోంది. అడవి తల్లుల నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగుతోంది. జాతరలో అత్యంత కీలక ఘట్టాలు ముగియడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. బుధవారం సారలమ్మ అమ్మవారు గద్దెపైకి రాగా, గురువారం సమ్మక్క అమ్మవారు గద్దెపైకి చేరుకోవడంతో జాతర వైభవంగా సాగుతుంది. నేడు శుక్రవారం కావడంతో ఇద్దరు అమ్మవార్లు కలిసి భక్తులకు దర్శనమిస్తుండటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించు కుంటున్నారు. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, వారి మొక్కులను చెల్లించు కుంటూ మండల ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించారు. ఈజాతర మహోత్సవంలో ప్రధాన పూజారులుగా బొమ్మగోని సత్యగౌడ్, కరిగంటి బాపు వ్యవహరిస్తూ అమ్మవార్లకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహి స్తున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తూ ఆశీస్సులు అందజేస్తున్నారు. జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు గుండం రారాజు పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు కోసం తాగునీరు ని అనిల్ అన్న యువ సైన్యం అందజేస్తున్నారు భక్తుల రద్దీ దృష్ట్యా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బుద్దె విజయ్, కన్నెపల్లి సర్పంచ్ తుమ్రం మాన్కు, తిర్యానీ సర్పంచ్ మడావి రాజేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొక్కనపల్లి సాయికిరణ్, బొమ్మ గోని రాజ్ కుమార్ కరుగంటి రమేష్, అంకతి శ్రావణ్ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జాతరను విజయవంతం చేస్తున్నారు.

# పచ్చని చెట్టుని పెంచిన హృదయం పచ్చని హృదయమని నిలువెత్తు సాక్ష్యం

**నర్సరీలో మొక్కల పెంపకం సంరక్షణ పకడ్బందీగా చేపట్టాలి**

**ఉపాధి హామీ నిధుల సద్వినియోగంపై దృష్టి పెట్టాలి**

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** పచ్చని చెట్టుని పెంచిన హృదయం పచ్చని హృదయమని నిలువెత్తు సాక్ష్యం అని సర్పంచ్ మొహర్లే బాపూజీ ఆకాంక్షించారు. మొక్కలు పర్యావరణానికి, మానవ మనుగడకు అత్యంత విలువైనవని సర్పంచ్ బాపూజీ అన్నారు.ఆక్సిజన్, ఆహారం, ఔషధాలు, నీడ, మొక్కల వల్ల ఎనలేని అవసరమైన విలువ నిత్యం ఉంటుందని తెలిపారు. వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీలోని నర్సరీని సందర్శించడం జరిగిందని, సర్పంచ్ మొహర్లే బాపూజీ, ఎంపీడీవో తెలిపారు. ఫిల్లింగ్ అయినా బ్యాగులకు ప్రతిరోజు వాటర్ చేయాలని సూచించారు.నర్సరీని సక్రమంగా చూసుకోవాల్సిన బాధ్యత, మొక్కల సంరక్షణ, ఉపాధి హామీ పనుల పరిశీలన,నర్సరీ రికార్డులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. మొక్కలను జాగ్రత్తగా పెంపు చేయాలని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్ర సహాయకులకు, కార్యదర్శికి సూచించారు. మొక్కల పెంపకం, పెరుగుదలను ఆరా తీశారు. నర్సరీలో మొక్కల పెంపకం సంరక్షణ పకడ్బందీగా చేపట్టాలని కోరారు. మొక్కల పెంపకంలో లోటుపాట్లను సరిదిద్దాలన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం,నర్సరీ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ నిధుల సద్వినియోగంపై దృష్టి పెట్టాలని ఆకాంక్షించారు. అధికారులు, స్థానికులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# మృతి చెందిన స్నేహితుడి జ్ఞాపకార్థం అన్నదానం

**జన్నారం,జనవరి30(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామానికి చెందిన కునారపు వెంకటేష్ జనవరి 30, 2024న బ్రెయిన్ స్ట్రోక్‌తో ఇరాక్‌లో చనిపోయి నేటికి సంవత్సరం పూర్తి కావస్తున్నందున, మృతుడు కునారపు వెంకటేష్ జ్ఞాపకార్థంగా 10వ తరగతి స్నేహితులు కామన్ పల్లి ప్రైమరి పాఠశాలలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు షఫీక్, గోవింద్ నాయక్‌లకు స్నేహితులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గణేష్, కృష్ణ, అనిల్ కుమార్, సతీష్ కుమార్, మనోహర్, నాని, గణేష్, రాకేష్, సిద్ధు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి పై అవగాహనా కార్యక్రమం!

**మంచిర్యాలరూరల్ జనవరి30(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో కుష్టు వ్యాధి నివారణ, అవగాహన కార్యక్రమంలో భాగంగా స్పర్శ లెప్రసీ కార్యక్రమాన్ని ఈరోజు మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.అప్పల ప్రసాద్,ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సుధాకర్ నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం నేటి నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉపకేంద్రాలు, పాఠశాలలు ,కళాశాలలు, యువజన సంఘాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కుష్టు వ్యాధి అవగాహన ప్రచారంలో భాగంగా వైద్య బృందం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.కుష్టు వ్యాధి చర్మం మరియు నరాలకు సోకే వ్యాధిఅని, ఇది మైకోబ్యాక్టీరియం లెప్రే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు.ఈ వ్యాధి ఎవరికైనా రావచ్చని,వయస్సు, లింగ భేదం లేదని స్పష్టం చేశారు.కుష్టు వ్యాధి వంశపారపర్యం కాదని, శాపపాపం కాదని,తొందరగా గుర్తిస్తే బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు.ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా అంగవైకల్యం నివారించవచ్చని వివరించారు. జిల్లాలోని ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ,అనుమానితులను గుర్తించాలని సూచించారు. గాంధీ కలల సాకారంగా కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డా.రమేష్,డా. మానస, కమ్యూనిటీ హెల్త్ అధికారులు వెంకటేశ్వర్, నాందేవ్, డీపీఎంఓ రాఘవయ్య, డెమో బుక్క వెంకటేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లు,ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోరిన సమాచారాన్ని చట్టబద్ధంగా ఇవ్వాలి

**గ్రామానికి వచ్చే నిధులపై పూర్తి సమాచారం**

**మిషన్ భగీరథ, నిధుల ఖర్చుపై ఆర్టిఐ దరఖాస్తు**

**గ్రామ అభివృద్ధి పనుల్లో పారదర్శకత కోరుతూ ఆర్టిఐ యాక్టివిస్ట్ వినతి**

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటి నగర్ గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై పూర్తి వివరాలు వెల్లడించాలంటూ ఆర్టిఐ యాక్టివిస్ట్ శరత్ చంద్ర గ్రామ కార్యదర్శి తిరుపతమ్మకు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ కింద దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాటి నగర్ గ్రామపంచాయతీలో 2019 సంవత్సరం నుండి 2026 సంవత్సరం వరకు మిషన్ భగీరథ పథకం కింద ఎన్ని నీటి నల్లాలు ట్యాప్స్ ఏర్పాటు చేశారో, వాటికి సంబంధించిన పూర్తి వివరాలతో పాటు జిరాక్స్ కాపీలు అందించాలని కోరారు. ఆ నల్లాల ఏర్పాటు కోసం ఎంత నిధులు ఖర్చు చేశారో, ఆ ఖర్చులకు సంబంధించిన బిల్లులు, వౌచర్లు, ఇతర రికార్డుల జిరాక్స్ ప్రతులను కూడా ఇవ్వాలని ఆర్టిఐ దరఖాస్తులో పేర్కొన్నారు. మిషన్ భగీరథ పైప్లైన్‌కు సంబంధించి గ్రామంలో ఎక్కడెక్కడ ఎన్ని చోట్ల మరమ్మతులు రిపేర్లు చేపట్టారో, వాటికి సంబంధించి ఎంబీ మెజర్‌మెంట్ బుక్ రికార్డులు నమోదు చేశారా? లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఆయా పనులకు సంబంధించిన అన్ని రికార్డుల జిరాక్స్ కాపీలను అందించాలని విజ్ఞప్తి చేశారు. తాటి నగర్ గ్రామపంచాయతీలో 2026 నుండి 2030 సంవత్సరాల వరకు గ్రామానికి వచ్చే నిధులపై కూడా పూర్తి సమాచారం ఇవ్వాలని ఆర్టిఐలో పేర్కొన్నారు.జనరల్ ఫండ్స్, సెంట్రల్ ఫండ్స్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి నెల గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు ఎంత, ఆ నిధులను ఏ ఏ పనులకు ఎంత మేరకు ఖర్చు చేస్తున్నారో ప్రజలకు తెలిసే విధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఒక నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. నెల నెలా ఖర్చు చేసిన నిధుల వివరాలను ఆ నోటీస్ బోర్డుపై రాసి, ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఆయన కోరారు.



తాటి నగర్ గ్రామంలోని భూ వ్యవహారాలపై కూడా ఆర్టిఐ దరఖాస్తులో కీలక అంశాలను ప్రస్తావించారు. మల్లయ్య, మొగౌడ్ దగడ్ సివారు, సర్వే నంబర్ 75 పి.పి భూమి నుండి కొంత భూమిని డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం గ్రామానికి దానం చేసినట్లు తెలిపారు.ఆ దానభూమిలో కొన్ని సంవత్సరాల క్రితం కమిటీ హాల్ నిర్మించారని, ఆ కమిటీ హాల్ నిర్మాణానికి ఎవరు అనుమతులు ఇచ్చారో, సంబంధిత అధికారుల పర్మిషన్ పత్రాల జిరాక్స్ కాపీలను ఇవ్వాలని కోరారు. ఇటీవల అదే భూమిలో తాటి నగర్ గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు బుద్ధుని మందిరం నిర్మిస్తున్నారని, ఆ నిర్మాణానికి ఏ ఏ అధికారుల నుండి అనుమతులు తీసుకున్నారో కూడా స్పష్టంగా తెలియజేయాలని ఆర్టిఐలో పేర్కొన్నారు.ఆ నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వుల జిరాక్స్ కాపీలను అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, భూములపై చేపడుతున్న నిర్మాణాలన్నీ పారదర్శకంగా ఉండాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందాల్సిన అవసరం ఉందని ఆర్టిఐ యాక్టివిస్ట్ శరత్ చంద్ర తెలిపారు.ఈ ఆర్టిఐ దరఖాస్తుపై అధికారులు ఎలా స్పందిస్తారో, కోరిన సమాచారం ఎప్పుడు అందిస్తారో చూడాల్సి ఉందని గ్రామస్థులు చర్చించుకుంటున్నరన్నారు.కోరిన సమాచారాన్ని చట్టబద్ధంగా ఇవ్వాలని కోరుతున్నారు.

## సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి: ప్రజలకు దుర్గం దినకర్ పిలుపు

**ప్రశ్నించే గొంతులను మున్సిపాలిటీలోకి పంపాలి సిపిఎం**

**ఆసిఫాబాద్ ఎన్నికల్లో ప్రజా పోరాట అభ్యర్థులకు మద్దతు కోరిన సిపిఎం**

**ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తిగా సిపిఎం అభ్యర్థులు**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 30 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పురపాలక ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే అభ్యర్థులను సిపిఎం పార్టీ నిలబెట్టిందని, వారిని గెలిపించి ప్రశ్నించే గొంతులను మున్సిపాలిటీ పాలకవర్గంలోకి పంపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సందీప్‌నగర్ 10వ వార్డు నుంచి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జాడి గెలుపు కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. లౌకిక భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే అభ్యర్థులకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, పార్టీ శాఖ కార్యదర్శి దుర్గం నిఖిల్, నాయకులు వడ్లూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ఐఎన్టీయూసీ నాయకుల ర్యాలీ ప్రచారం

**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐఎన్టీయూసీ నాయకులు వివిధ వార్డు లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు యశోద అలాగ్ రమేష్ ల గెలుపుకోసం శుక్రవారం ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకరరావు ఆధ్వరంలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి ప్రచారం చేశారు . కాంగ్రెస్ అభ్యర్థుల వార్డుల్లోని ప్రజలను కలుసులోని కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు సి ఎచ్ బీమ్ రావు, గరిగ స్వామి, తిరుపతి రాజ్,ఏనుగు రవీందర్ రెడ్డి,వనదీప్, తదితరులు పాల్గొన్నారు.



## వివో భవనం కోసం స్థలం కేటాయించండి

**బెజ్జూర్ జనవరి30(ప్రజా జ్యోతి ):** మండలంలోని మొగవెల్లి గ్రామంలో వివో భవనానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని తాసిల్దార్ రామ్మోహన్ రావుకు శుక్రవారం వినతి పత్రం సమర్పించిన సర్పంచ్ కొ డప శంకర్, మాజీ సర్పంచి లక్ష్మి, ఉప సర్పంచ్ సీతారాం లు అందించారు. అనంతరం తాసిల్దార్ రామ్మోహన్రావుకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు..

## సమ్మక్క సారక్క వనదేవతలను దర్శించుకున్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో కొలువు దీరిన సమ్మక్క సారక్క వనదేవతలను సకుటుంబ సమేతంగా మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శుక్రవారం దర్శించుకున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో కొలువుదీరిన సమ్మక్క-సారక్క తల్లులను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకొని, మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని సకుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు-రాజకుమారి దంపతులు అలాగే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ తో పాటు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం.

**జన్నారం,జనవరి30(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం రోజున సీఎం క్రీడాక పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. గ్రామీణ క్రీడాకారులలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్,ఇంచార్జ్ తహసిల్దార్ రామ్మోహన్, ఎంఈఓ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు,టి.జి.పల్లే సర్పంచ్ కుదిరి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి,పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్ , నందు నాయక్, రాగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు



# నామినేషన్ల స్వీకరణలో గడువు సమయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో సమయపాలన కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, నామినేషన్ల స్వీకరణలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, సాయంత్రం5 గంటలకు గేటు మూసి వేయాలని, గేటు లోపల ఉన్నవారికి టోకెన్లు అందజేసి వరుస క్రమంలో నామినేషన్లు స్వీకరించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు పూర్తి చేసిన అభ్యర్థులు హెల్ప్ డెస్క్ వద్ద పరిశీలించుకుని సరైన నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నెం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీల వాల్ పోస్టర్లను విడుదల చేసిన బెల్లంపల్లి ఏసిపి




**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఖబెల్లంపల్లి పట్టణంలో ఫిబ్రవరి 12వ తేదీన సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ పేరుతో నిర్వహించనున్న నాలుగు జిల్లాల స్థాయి ఓపెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ పోటీల వాల్ పోస్టర్లను శుక్రవారం రోజు బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్ విడుదల చేశారు. తెలంగాణ బాడీ బిల్డర్స్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ సౌజన్యంతో ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్,ఉమ్మడి ఖమ్మం జిల్లాల క్రీడాకారులకు నిర్వహించే ఈ పోటీలు పట్టణంలోని సింగరేణి కళావేదికలో జరుగుతాయి. ఈ కార్యక్రమంలో స్పై జిమ్ నిర్వాహకులు పి.సదానందం, సభ్యులు పాల్గొన్నారు. ఈ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనదలచిన వారు 9059540130 మొబైల్ ను సంప్రదించాలని జిమ్ నిర్వాహకులు పి.సదానందం తెలిపారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పై బీజేపీ జెండా ఎగరడం ఖాయం



**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ టీచర్స్ ఎంఎల్సి మల్క కొమురయ్య ధీమా వ్యక్తం చేశారు .మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 60 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు, బీజేపీ శ్రేణులతో కలిసి మంచిర్యాల పట్టణం విశ్వనాథ ఆలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బీజేపీ విజయ సంకల్ప ర్యాలీలో నిర్వహించారు. మంచిర్యాల పట్టణం విశ్వనాథ ఆలయంలో పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎంఎల్సి మల్క కొమురయ్య, బీజేపీ జాతీయ నాయకులు ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు ,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా మంచిర్యాల కార్పొరేషన్ 15వ డివిజన్ వేంపెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ దేగ బాపు వారి అనుచరులు, మాజీ వర్డుమెబర్లు, మహిళలు 200 మంది యువకులతో బీజేపీ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి వారి సతీమణి స్రవంతి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# మంచిర్యాల పవిత్ర గోదావరి నది తీరం సమ్మక్క సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు





**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణం పవిత్ర గోదావరి నది తీరంలో జాతర ప్రారంభం అయిన మూడవ శుక్రవారం సమ్మక్క ,సారలమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. కుటుంబ పరివారంగా వచ్చిన భక్తులు బంగారం తో పాటు కానుకలు సమర్పించి భక్తి పూర్వకంగా మొక్కులు చెల్లించుకున్నారు. తాము మొక్కుకున్న కోర్కెలు త్వరగా నేరవేరేలాగా అనుగ్రహించమని సమ్మక్క ,సారలమ్మ అమ్మలకు విన్నవించు కున్నారు.మొదటి రోజు సారలమ్మ దేవత ,రెండవరోజు గురువారం సమ్మక్క దేవత గద్దేలమీదికి రావడంతో మూడవరోజు ఇద్దరు దేవతలు విచ్చి ఉండటం తో మూడవరోజు మంచిర్యాల పవిత్ర గోదావరి నది తీరం సమ్మక్క, సారలమ్మ లో భృతులతో రద్దీతో జాతర ప్రాంత తో పాటు జాతరకు వెళ్ళే రోడ్డు అయిన ఓవర్ బ్రిడ్జి దగ్గరి నుంచి గోదావరి తీరం జాతర వరకు కిట కిటలాడింది.దాంతో అప్రమత్తమైన జాతరకు సంబంధించిన అధికార యంత్రాంగం, పోలీసులు దర్శనం వద్ద అలాగే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుకకుండా మున్సిపాల్ అధికారులు, పోలీస అధికారుల సమన్వయము తో అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.. అలాగే జిల్లా వైద్య సబ్బంది ఆరోగ్య పరంగా అనారోగ్యం బారిన పడిన వారికి అన్ని సపర్యలు చేశారు. ఇక ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్ క్యాడెట్ల కూడా సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద భక్తులు సమర్పించే బంగారం (బెల్లం), పసుపు,కుంకుమ తో పాటు ఇతర పూజా సామగ్రిని తీసుకుంటూ, భక్తులకు సకరించారు .దేవతలకు సమర్పించిన కానుకలు అనగా డబ్బు రూపేన హుండీలో వేయగా, ఇతర వాటిని అమ్మవార్ల గద్దెల వద్ద జాం కాకుండా ఎప్పటి కప్పుడు క్లియర్ చేశారు. అలాగే మొక్కుకుని కొబ్బరి కాయలను కొట్టే ప్రాంతాన్ని విడిగా ఏర్పాటు చేయడంతో భక్తులకు అనువుగా మారింది. ఎప్పటికప్పుడు ఇతర భక్తులకు సహకరితూ సేవలను అందించారు. గద్దెల వద్దకు దర్శనం కోసం వెళ్ళే భక్తుల కోసం ఉచిత దర్శనం, టిక్కెట్ తో స్పెషల్ దర్శనాల క్యూ లైన్లను ఏర్పాటు చేసి వరుస క్రమంలో సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాటు చేయడంతో భక్తులకు అనువుగా మారింది. ఈ జాతరకు మంచిర్యాల పట్టణంలోని ప్రజలే కాకుండా, మహారాష్ట్ర నుంచి, ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కూడా భక్తులు ట్రాక్టర్లలో, ఇతర వాహనాల్లో తరలివచ్చి ఖాళీగా ఉన్న స్థలాల్లో గుడారాలు వేసుకొని దేవతలను దర్శించుకొని మనస్ఫూర్తిగా కోరికలను కోరుకుని వారు ఏర్పాటు చేస్తున్న బస దగ్గర ల వెళ్లి కోళ్లు కోసుకొని, వంట మార్పు చేసుకొని జాతర సంబరాలను జరుపుకొని తిరిగి ఇళ్లకు మరలారు. కొబ్బరి కాయలు, కోళ్ళు, బంగారం (బెల్లం)ల గిరాకి బాగా జరిగిందని చెప్పాలి బ్రిడ్జి దగ్గర నుంచి జాతర వరకు వివిధ రకాల వ్యాపారస్తులు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి తోపాటు ఎక్కువ శాతం కోళ్లను ఏర్పాటుచేశారు అలాగే రాజస్థాన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన చిరు వ్యాపారస్తులు రకరకాల పిల్లలను పెద్దలను ఆకట్టుకున్న రకరకాల బొమ్మల వ్యాపారం కూడా జాతరలో జరిగింది.

## అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిఘా పెంచాలి:ఎస్పీ

**గంగాపూర్ జాతర విధి నిర్వహణలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి**

**జాతరకు 282 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట పోలీసు బందోబస్తు**



**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో నిర్వహించనున్న గంగాపూర్ జాతర సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ సూచించారు. ఈ సందర్భంగా గంగాపూర్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక డ్యూటీ సమావేశం (బ్రీఫింగ్) నిర్వహించి మాట్లాడారు.. జాతరకు భారీగా భక్తులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించాలని,ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిఘా పెంచాలని అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని, కేటాయించిన విధుల్లో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గంగాపూర్ జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ జాతర కు 282 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో పటిష్ట పోలీస్ బందోబస్తు నియమిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి వాహీదుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, రెబ్బెన సిఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ, వాంకిడి సీఐ సత్యనారాయణ, ఆర్. ఐ అంజన్న, తిర్యాని ఎస్. ఐ వెంకటేష్, ఇతర ఎస్సైలు పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ కు పట్టంకడతాయి

**❑ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**❑ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ అభ్యర్థుల ప్రకటన**



**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** గత రెండేళ్లలో తాను చేసిన అభివృద్ధి పనులు రానున్న మంచిర్యాల మున్సిపల్ కార్పో రేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంకడతాయని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శు క్రవారం స్పష్టం చేశారు. మంచిర్యాల లోని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో శుక్రవారం పాత్రి కయుల సమావేశము ఏర్పాటు చేసి పలు విషయాలు తెలి పారు. అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు విడుదల చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ అభ్యర్థుల పేర్లను మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లడుతూ,ఎన్నికల్లో ఓట్ల శాతం పెంచాలని కోరారు. కార్పొరేషన్ ను కాంగ్రెస్ వశం చేసుకుని పాలక మండలితో మరింత అభివృద్ధి లోకి తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తానని భరోసా ఇచ్చారు. రెండు వేల పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం తన లక్ష్యమని అన్నారు. విద్య, వైద్యం కోసం ఎవరు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి రాదన్నారు. గుడిపేటలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద చేప పిల్లల పెంపకం కేంద్రం జాతీయ స్థాయిలో అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో మాజీ డిసిసి ప్రెసిడెంట్ కొక్కిరాల సురేఖ, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ ల అభ్యర్థులు పాల్గొన్నారు.

## జనకాపూర్ జెడ్పీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 30 ప్రజా జ్యోతి:** జిల్లా కేంద్రం, జనకాపూర్: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి బోధనా విధానం, విద్యా ప్రమాణాలపై విద్యార్థులను ప్రశ్నించి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటానికి గల కారణాలను ప్రధానోపా ధ్యాయుడిని అడిగి వివరాలు సేకరించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు రాని విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి వారిని బడికి రప్పించాలని ఆదేశి ంచారు. పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులను మానసికంగా సిద్ధం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆమె పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యార్థులను ఆరా తీశారు. మెనూ ప్రకారం రుచికరమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌తో పాటు ఇతర రికార్డులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం:

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 30 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ వార్డు నెం.3 నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న వైరిగాడె సాయి మాట్లాడుతూ, తాను ఈ వార్డులోనే పుట్టి పెరిగిన వ్యక్తినని, ప్రజల జీవన పరిస్థితులు, వారి కష్టాలుసుఖాలు తనకు దగ్గరగా తెలుసునని అన్నారు. ప్రజల మధ్యే ఉంటూ, ప్రజలతో కలిసి సమస్యలను ఎదుర్కొంటూ పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. వార్డు సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకొని, అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఖప్రజల సేవే తన జీవిత లక్ష్యమని, ప్రజల నమ్మకమే తనకు అతిపెద్ద బలమని అన్నారు. ప్రజలు తనపై ఉంచే విశ్వాసాన్ని ఎప్పటికీ వృథా చేయనని, కౌన్సిలర్‌గా ఎన్నికైతే వార్డు అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని హామీ ఇచ్చారు. అందుకే తనపై నమ్మకం ఉంచి, అమూల్యమైన ఓటు మరియు ఆశీర్వాదాన్ని అందించాలని వార్డు ప్రజలను వినమ్రంగా కోరారు.

## భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలి

**బాలికలను ఎదుగనిద్దాం, వారిని చదివిద్దాం:కలెక్టర్**

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసిలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవము కార్యక్రమ వేడుకలకు జిల్లా కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం , డేవిడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికలను రక్షించుకుందాం, వారిని చదివిద్దాం, వారిని ఎదుగనిద్దాం. వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్య, వారి హక్కుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయని, అందులో భాగంగానే 'బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమము చేపడుతున్నది బాలికల పై పోక్స్ కేసులు నమోదు చేసి శిక్షలు విధించడం జరుగుతుందని చెప్పారు. బాలికలు తమకు లభించిన సౌకర్యాలను ఉపయోగించుకొని తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని, విద్యతో పాటు తమకు తాము ఎంచుకున్న రంగాలలో ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో అత్యంత ధనిక దేశమైన అమెరికాలో కూడా ఇంతవరకు ఒక మహిళకు అధ్యక్ష పదవి లభించలేదని, కానీ భారత దేశంలో మహిళలు రాష్ట్రపతిగా, ప్రధానమంత్రిగా, గవర్నర్లుగా, రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా రాణించారని, ఇది మన ప్రభుత్వాలు కల్పిస్తున్న హక్కులు అని తెలిపారు. ఈ సందర్భంగా బాలికలకు వ్యాస రచన, పాటల పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేశారు. అనంతరం బాలికలు ప్రదర్శించిన సాంప్రదాయ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మహేష్, జిసిడిఓ శకుంతల,ఈఈ మిషన్ భగీరథ సిద్దిక్ జిల్లా గిరిజన క్రీడల సంక్షేమ శాఖాధికారి మడవి శశిబు , జిల్లా మహిళా సాధికారిత సమన్వయకర్త శారద , సభ్యులు, రాణి మమతా సఖి సిబ్బంది షి టీం సభ్యులు బాలికలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా విడుదల

**జాబితాను విడుదల చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** మొదటిసారి ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడి ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. వివరాల ప్రకారం ...1 వ డివిజన్ కు శ్రీపతి కవిత ( జనరల్ మహిళ), 2 వ డివిజన్ పుట్ట యశోద ( ఎస్సీ మహిళా), 3 వ వార్డుకు పత్తి ప్రకృతి( జనరల్ మహిళ), 4 వ డివిజన్ అంగిడి రాజేష్ ( ఎస్సీ జనరల్), 6 వ డివిజన్ మేకల అశ్విని( ఎస్సీ మహిళ), 7 వ డివిజన్ వేల్పుల రవీందర్ ( జనరల్), 8 వ డివిజన్ అటుకపురం సతీష్( ఎస్సీ జనరల్), 9 వ డివిజన్ సురిమెళ్ళ సౌమ్య( ఎస్సీ మహిళ), 10 వ డివిజన్ రాచకొండ గోపన్న( జనరల్), 11 వ డివిజన్ సుధా మల్ల హరికృష్ణ( ఎస్సీ జనరల్), 12 వ డివిజన్ అరకల హేమలత ( బీసీ జనరల్), 13 వ డివిజన్ రాజారావు ( ఎస్సీ జనరల్), 14 వ తూముల నరేష్ ( బీసీ జనరల్), 15 వ చింతపండు శ్రీను( బీసీ జనరల్), 16 వ డివిజన్ బియ్యాల త్రివేణి( జనరల్), 17 వ లగిశెట్టి రాజయ్య( బీసీ జనరల్), 18 వ రాచ మల్ల కమల ( బీసీ మహిళ), 19 వ కాకుల వరలక్ష్మి, ( ఎస్టీ జనరల్), 20 వ గంగవరపు వెంకటేశ్వర్లు( జనరల్), 21వ జోగుల సదానందం( జనరల్), 22 వ కంకణాల రోజా( బీసీ మహిళ), 23 వ డివిజన్ మజీద్( బీసీ జనరల్), 24 వ డివిజన్ బొద్దు స్వప్న( జనరల్ మహిళ), 25 వ తోట రజిత( జనరల్ మహిళ), 26 వ డివిజన్ కొత్త రమేష్( జనరల్), 27 వ డివిజన్ కొండ్ర రాజేశ్వరి( జనరల్ మహిళ), 28 వ డివిజన్ మడిగే మల్లయ్య( జనరల్), 29 వ డివిజన్ బందారి సుధాకర్( జనరల్), 30 వ కర్రి శ్రీనివాస్( ఎస్సీ జనరల్), 31 వ డివిజన్ తాళ్ల సంపత్ రెడ్డి ( జనరల్), 32 వ ధరణి మధుకర్( బీసీ జనరల్), 33 వ డివిజన్ ఎంబడి కుమారస్వామి( బీసీ జనరల్), 34 వ డివిజన్ అగల్ ద్యుతి రాజు ( జనరల్), 35 వ డివిజన్ మర్రి శ్రీలత( జనరల్ మహిళ), 36 వ డివిజన్ అగల్ ద్యూటీ రాణి( బీసీ మహిళ), 37 వ డివిజన్ ఎండి ఖలీద్ ( జనరల్), 38 వ డివిజన్ పూదరి విజయరాణి( జనరల్ మహిళ), 39 వ డివిజన్ ఊదరి సునీత( బీసీ మహిళ), 40 వ డివిజన్ ఆది శశికళ( జనరల్ మహిళ), 41 వ డివిజన్ షేర్ శ్రీలక్ష్మి( జనరల్ మహిళ), 42 వ చిందం సత్యవతి( జనర, ( జనరల్ మహిళ), 43 వ డివిజన్ చిలువేరి జ్యోతి( జనరల్ మహిళ), 44 వ డివిజన్ కోమాకుల కిషన్( బీసీ జనరల్), 45 వ డివిజన్ మెరుగు మహేశ్వరి( బీసీ మహిళ), 46 వ పెంట రజిత( బీసీ మహిళ), 47 వ డివిజన్ బొల్లం భీమన్న( జనరల్), 48 వ డివిజన్ వేములపల్లి లక్ష్మి( జనరల్ మహిళ), 49 వ డివిజన్ కలవల జగన్మోహన్( జనరల్), 50 వ డివిజన్ గట్టు స్రవంతి( బీసీ మహిళ), 51 వ డివిజన్ నీలి స్వప్న( జనరల్ మహిళ), 52 వ డివిజన్ సాయిని స్రవంతి( జనరల్ మహిళ), 53 వ డివిజన్ నూర్జా బేగం( బీసీ మహిళ), 54 వ డివిజన్ చల్ల రమ్య( జనరల్ మహిళ), 55 వ డివిజన్ గాండ్ల సత్యమ్మ( బీసీ మహిళ), 56 వ డివిజన్ నల్ల శంకర్, ( బీసీ జనరల్), 57 వ డివిజన్ బుద్ధార్తి రామచందర్( బీసీ జనరల్ ), 58 వ డివిజన్ సరిత ఓజ( జనరల్ మహిళ), 59 వ డివిజన్ మాదంశెట్టి సత్యనారాయణ ( జనరల్), 60 వ డివిజన్ ఆఫ్రిన్ సుల్తానా( బీసీ మహిళ) లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రకటిస్తూ జాబితా ను విడుదల చేశారు.

# సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎన్నికల సందర్భంగా జరుగుతున్న శుక్రవారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఏర్పాటు చేసిన 265 పోలింగ్ కేంద్రాలకు గాను 265 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 53 మంది రిజర్వ్ పి. ఓ.లు, 265 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 53 మంది ఎ.పి.ఓ.లు, 795 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 159 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో ఏర్పాటు చేసిన 68 పోలింగ్ కేంద్రాలకు గాను 68 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 14 మంది రిజర్వ్ పి. ఓ.లు, 68 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 14 మంది ఎ.పి.ఓ.లు, 204 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 41 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో ఏర్పాటు చేసిన 36 పోలింగ్ కేంద్రాలకు గాను 36 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 7 మంది రిజర్వ్ పి. ఓ.లు, 36 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 7 మంది ఎ.పి.ఓ.లు, 108 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 22 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో ఏర్పాటు చేసిన 45 పోలింగ్ కేంద్రాలకు గాను 45 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 9 మంది రిజర్వ్ పి. ఓ.లు, 45 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 9 మంది ఎ.పి.ఓ.లు, 135 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 27 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ఏర్పాటు చేసిన 15 పోలింగ్ కేంద్రాలకు గాను 30 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 6 మంది రిజర్వ్ పి. ఓ.లు, 30 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 6 మంది ఎ.పి.ఓ.లు, 90 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 18 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు.

# 28వ వార్డు బీజేపీ అభ్యర్థిగా ఈర్ల విశ్వేశ్వర్ రావు

**అభివృద్ధికి బాట కమలం ఓటుతోనే సాధ్యం**



**కాగజ్ నగర్ రూరల్: జనవరి 30 (ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాగజ్‌నగర్ పట్టణ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో 28వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్ రావు నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికల సమీకరణాలు మారుతున్నాయి. ప్రాంతీయ రాజకీయాల్లో విశాల అనుభవం కలిగిన ఈర్ల విశ్వేశ్వర్ రావు ఇప్పటివరకు మూడు సార్లు కౌన్సిలర్‌గా ప్రజలకు సేవలందించిన అనుభవం కలిగి ఉన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచే ప్రజాసేవలో చురుకుగా వ్యవహరిస్తూ, స్థానిక సమస్యలపై పోరాటం చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తన గత పదవీకాలంలో రోడ్ల నిర్మాణం, వీధిదీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు వంటి అంశాలపై తీసుకున్న చర్యలే తన సేవా పంథానికి నిదర్శనమని విశ్వేశ్వర్ రావు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపడమే తన రాజకీయ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీజేపీ పాలనతోనే పట్టణానికి సుస్థిర అభివృద్ధి సాధ్యమని, ప్రజల మద్దతే తనకు ప్రధాన బలమని ఈర్ల విశ్వేశ్వర్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. 28వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.

# సమ్మక్కసారాలక్కలు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవతలు



**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** కాగజ్‌నగర్ పెద్దవాగు వద్ద వెలసిన సమ్మక్కసారాలమ్మ అమ్మవార్లను సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మాజీ జెడ్పి ఛైర్మెన్ కోనేరు కృష్ణ రావు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,రైతులు ఆనందంగా ఉండాలని ప్రార్థించారు. దర్శన అనంతరం వారు మాట్లాడుతూ.. సమ్మక్కసారాలక్కలు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవతలని, వారి ఆశీస్సులతో ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కాగజ్‌నగర్ ప్రాంతంలో ఉన్న పెద్దవాగు సమ్మక్కసారాలక్క ఆలయం భక్తుల మనోభిలాషలను నెరవేర్చే పవిత్ర స్థలమని పేర్కొన్నారు.

# పంచాయతీ సెక్రెటరీ మౌనిక తో కలిసి నర్సరీలో నార్లను నాటిన ఆచెల్లి సర్పంచ్ రాచేర్ల రజిని, మహేష్

**జనవరి 30, సిర్పూర్(టి), కానిస్టెన్సీ ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని అత్యల్లి గ్రామపంచాయతీ పరిధి లో ఉన్న నర్సరీలో పంచాయతీ సెక్రెటరీ మౌనిక తో కలిసి నార్లను నాటిన సర్పంచ్ రాచేర్ల రజిని మహేష్,అనంతరం వీరు మాట్లా డుతూ... గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీలో నీలగిరి దానిమ్మ, చామంతి,రావి, నిద్ర గన్నేరు, ఫెల్టో ఫామ్ మొక్కల నారును నాటడం జరిగిందని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జాదే నానాజీ, గ్రామ పంచాయతీ వర్కర్లు శ్రీను పోషమల్లు నారాయణ పాల్గొన్నారు.



## వ్యక్తిత్వ వికాసం లక్ష్యసాధన పై అవగాహన భయం వీడి ఇష్టంతో చదవాలని సూచించిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేష్ పాల్గొన్న ప్రిన్సి పాల్ భాగ్య, రిసోర్స్ పర్సన్ పవన్ కుమార్

**జనవరి 30, సిర్పూర్(టి) కాన్సెన్సీ, ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలో ఉన్న కాగజ్నగర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల గృహంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ భాగ్య అధ్యక్ష తన పదవ తరగతి, ఇంటర్మీడి యట్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం అదేవిధంగా లక్ష్యసాధన పై అవగాహన కల్పించడానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేష్, మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ దాహగాం పవన్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి విద్యార్థులకు భయం వీడి ఇష్టంతో చదవాలని కోరారు. అనంతరం ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేష్ మాట్లాడుతూ... వ్యక్తిత్వ వికాసం పై దృష్టి పెట్టి లక్ష్య సాధనతో చదువుతూ ముందుకు వెళ్లాలని,అప్పుడే గమ్యానికి చేరుకుంటారని అన్నారు. విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు చేస్తూ,ప్రతి విషయం పై



ఏకాగ్రత తోఅవ్యాజమైనఇష్టాన్ని కలిగి క్రమశిక్షణతో ఒక ప్రణాళికా బద్ధంగా సందేహాలను నివృత్తి చేసుకుంటూ, నిరంతరం సాధన చేస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూప్రతిరోజుఎనిమిది గంటలు నిద్రపోతూ, శారీరకవ్యాయామం చేస్తూ, మానసిక భావోద్రేకాలను -నియంత్రణలో ఉంచుకుంటూ జీవితంలో రాణించడానికి కృషి చేయాలని అన్నారు. ప్రత్యేక వైపుక్యాలను ప్రయోగాత్మకంగా వివరించారు. విద్యార్థుల బలాలు, బలహీనతలు, అవకాశాలు- అవరోదాలు ఎలా

### సింగరేణిలో పలువురు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అధికారుల బదిలీలు

**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణిలో పలువురు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు చెందినా అధికారులను బదిలీ చేస్తూ సింగరేణి యాజమాన్యం శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది. వివరాలు ప్రకారం.. ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు చెందిన పలువురు అధికారులు బదిలీ అయ్యారు. ఎన్ చక్రవర్తి ఏజీఎం హైదరాబాదు నుంచి కొత్తగూడెం కార్పొరేటుకు బదిలీ అయ్యారు. మురళీధర్ ఏజీఎం ఎస్ టి పిపి నుంచి కార్పొరేట్ కు, గండి కొమురయ్య ఏజిఎం కొత్తగూడెం కార్పొరేట్ నుంచి ఎస్ ఓటు డైరెక్టర్ విభాగానికి, కోడూరు కవిత ఏజీఎం ఎస్ ఓ టు డైరెక్టర్ ఫైనాన్సు నుంచి హైదరాబాదుకు, బగలూరి శ్రీధర్ డిజిఎం కార్పొరేట్ నుంచి ఎస్టి పి పి కి, ఎం.అనురాధ రీజియన్ మణుగూరు నుంచి కార్పొరేట్ కు బదిలీ అయ్యారు. వీరంతా ఫిబ్రవరి 2లోగా తమను బదిలీ చేసిన ప్రాంతాలకు వెళ్లి రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో తెలిపారు . అదేవిధంగా ఇద్దరు ఫైనాన్సు అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులకు పదోన్నతులను కల్పించారు. ప్రస్తుతం అడిషనల్ జనరల్ మేనేజర్ గా ఉన్న నాగవరపు చక్రవర్తి కి అలాగే ఆడిట్ కార్పోరేటర్ లో అడిషనల్ జనరల్ మేనేజర్ పోకూరి శ్రీనివాసులకు జనరల్ మేనేజర్ లుగా ప్రమోషన్ ఇస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది.

## వ్యక్తిత్వ వికాసం లక్ష్యసాధన పై అవగాహన భయం వీడి ఇష్టంతో చదవాలని సూచించిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేష్ పాల్గొన్న ప్రిన్సి పాల్ భాగ్య, రిసోర్స్ పర్సన్ పవన్ కుమార్

**జనవరి 30, సిర్పూర్(టి) కాన్సెన్సీ, ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలో ఉన్న కాగజ్నగర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల గృహంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ భాగ్య అధ్యక్ష తన పదవ తరగతి, ఇంటర్మీడి యట్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం అదేవిధంగా లక్ష్యసాధన పై అవగాహన కల్పించడానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేష్, మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ దాహగాం పవన్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి విద్యార్థులకు భయం వీడి ఇష్టంతో చదవాలని కోరారు. అనంతరం ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేష్ మాట్లాడుతూ... వ్యక్తిత్వ వికాసం పై దృష్టి పెట్టి లక్ష్య సాధనతో చదువుతూ ముందుకు వెళ్లాలని,అప్పుడే గమ్యానికి చేరుకుంటారని అన్నారు. విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు చేస్తూ,ప్రతి విషయం పై ఏకాగ్రత తోఅవ్యాజమైనఇష్టాన్ని కలిగి క్రమశిక్షణతో ఒక ప్రణాళికా బద్ధంగా సందేహాలను నివృత్తి చేసుకుంటూ, నిరంతరం సాధన చేస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూప్రతిరోజు ఎనిమిది గంటలు నిద్రపోతూ, శారీరక వ్యాయామం చేస్తూ, మానసిక భావోద్రేకాలను -నియంత్రణలో ఉంచుకుంటూ జీవితంలో రాణించడానికి కృషి చేయాలని అన్నారు. ప్రత్యేక వైపుక్యాలను ప్రయోగాత్మకంగా వివరించారు. విద్యార్థుల బలాలు, బలహీనతలు,



అవకాశాలు- అవరోదాలు ఎలా ఎదుర్కోవాలో వివరించారు. నైతక మానవతా విలువలును చిన్న నాటి నుండి ఆచరిస్తూ విద్యార్థులది చదువే లక్ష్యం కావాలని అలాగే జన్మ నిచ్చిన తల్లి దండ్రులకు చదువు నేర్పిన గురువులకు నీడనిచ్చిన పాఠశాలకు మంచిపేరుతీసుకురా వాలని కోరారు. విద్యా సంవత్సరం లో 10వ తరగతి అదేవిధంగా ఇంటర్ లో మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. మన జిల్లాను ముందువరసలో నిలబెడతారని ఆశిస్తున్నామని అన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇ ట్టి కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది రేణుక, రాజకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

## 51 వ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీ ప్రజలకు విజ్ఞప్తి

**మంచిర్యాల, 30, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51వ డివిజన్ లక్ష్మీ నగర్ లో గత పది సంవత్సరాలుగా మనం ఓటు వేసి గెలిపించుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు మనం కట్టే పన్నులతో ప్రతినెల జీతాలు తీసుకుంటున్న మున్సిపల్ అధికారులు ప్రజలకు అవసరమున్న చోట మన ఇండ్ల నుంఛి వచ్చే మురికి నీరు పోవడానికి డ్రైనేజీలు కట్టకుండా ఇంటి నిర్మాణం కొరకు పర్మిషన్ ఇవ్వాలని మున్సిపల్ అధికారులకు



సీనియర్ సిటిజెన్ ,లక్ష్మి నగర్ నివాసి మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య విజ్ఞప్తి చేశారు .పని చేయని వాళ్లకు, ఇల్లు లేని కాడ, ఇంటి పన్ను కూడా కట్టని కాడ , ఓపెన్ ప్లాట్స్ ఉన్నా చోట మురికి నీరు పోవడానికి డ్రైనేజీలు కట్టినారంటే మన ప్రజలు కడుతున్న లక్షలాది రూపాయలను పన్నులతో స్థానిక ప్రజాప్రతినిధులు, మునిసిపల్ అధికారులు ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో అర్థం చేసుకోవాలని అన్నారు . 51వ డివిజన్ లక్ష్మి నగర్ ప్రజలు ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాని అన్నారు . ఓపెన్ ప్లాట్స్ వద్ద ఎవరి ప్రయోజనాల కొరకు డ్రైనేజీలు కట్టినారో ప్రజలకు సమాధానం చెప్పాలని, అదేవిధంగా 8 సంవత్సరాలుగా స్థానిక ప్రజాప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు మా వాడలో, లైన్లో, మా ఇంటి నుంఛి వచ్చే మురికి నీరు పోవడానికి డ్రైనేజీలు కట్టాలని ఎన్నోసార్లు ప్రజలు సంతకాలతో వినతి పత్రాలు ఇచ్చి వేడుకున్నా ఆయా లైన్లో డ్రైనేజీలు కట్టకుండా ఓపెన్ ప్లాట్లు ఉన్న కాడ లక్షలాది రూపాయలతో డ్రైనేజీ కట్టిన విషయంపై ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందన్నారు .ఈ విషయంపై నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించి ప్రజలకు అవసరమున్న చోట డ్రైనేజీలు కట్టించే విధంగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని కోరనున్నట్లు తెలియజేస్తున్నానని తెలిపారు .

## లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

**ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 30 ప్రజా జ్యోతి:** పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హరిత హెచ్చరించారు. శుక్రవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా మహిళా సాధికారత సేవా కేంద్రం ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పాస్2013) అమలుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీలు సక్రమంగా పనిచేయాలని ఆదేశించారు. మహిళలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలు వెంటనే 15100 హెల్ప్‌లైన్ను సంప్రదించాలని సూచించారు. పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# చివరి రోజు నామినేషన్ల జాతర..

మంచిర్యాల మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడ్డాక తొలిసారి జరుగుతున్న ఎన్నికలు కీలకంగా మారాయి. మొత్తం 60 డివిజన్లు ఉండగా గురువారం నాటికి 147 మంది నామినేషన్లు వేశారు. బెల్లంపల్లిలో 34 డివిజన్లకు 85 మంది, చెన్నూర్‌లో 18 వార్డులకు 26 మంది, క్యాతన్‌పల్లిలో 22 వార్డులకు 32 మంది, లక్సెట్టిపేటలో 15 వార్డులకు 26 మంది నామినేషన్లు వేశారు. ఇవి గురువారం నాటికి పడిన నామినేషన్లు కాగా శుక్రవారం చివరి రోజు ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మంచిర్యాల కార్పొరేషన్‌లో తమ డివిజన్ తొలి కార్పొరేటర్ అనిపించుకోదానికి పోటీ పెరిగింది. ప్రధాన పార్టీల నుంచి టికెట్ ఆశించి, భంగపడిన నాయకులు చాలా మంది రెబల్స్‌గా బరిలోకి దిగుతున్నారు. కాగా ఇతర మున్సిపాలిటీల్లో ఏ పార్టీ నుంచి ఎవరి అభ్యర్థి అన్న క్లారిటీ ఇంకా రాలేదు. నిన్నటితో నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఏ డివిజన్, ఏ వార్డులో ఎవరు పోటీ చేస్తున్నారు. ఏ పార్టీ నుంచి ఎవరు అభ్యర్థిగా ఉన్నారన్న చర్చ క్షేత్రస్థాయిలో జోరుగా సాగుతున్నది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జోరు స్పష్టంగా కనిపిస్తున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వరుస చేరికలతో కారు పార్టీ స్పీడ్ పెంచింది. అధికార పార్టీ కాంగ్రెస్ సహా, బీజేపీ నుంచి వలసలు పెరిగాయి. మంచిర్యాల జిల్లాలో మూలరాజిరెడ్డి సహా చెన్నూర్‌లోని ఆయన సహచరులందరూ హస్తం పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మంచిర్యాలలో ఎమ్మెల్యేకు ఆప్తుడిగా పేరున్న అబ్దుల్ సత్తార్, గుడిపేట మాజీ ఎంపీటీసీ బాలరాజు, నస్పూర్, శ్రీరాంపూర్ ఏరియాలోని కీలక నాయకులందరూ ఇటీవలే కారెక్కారు. నిర్మల్ జిల్లాలోనూ బీజేపీ పార్టీ నుంచి కీలక నాయకులు బీఆర్ఎస్‌లో చేశారు. బెల్లంపల్లి, ఆదిలాబాద్, ఖానాపూర్, కాగజ్‌నగర్.. ఇలా ఏ మున్సిపాలిటీ తీసుకున్నా ఇటీవల కాలంలో బీఆర్ఎస్‌లో చేరికలు బాగా పెరిగాయి. మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ కీలక నాయకులు చేరడంతో బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. ఇది ఇతర పార్టీలకు ఇబ్బందిగా మారింది. ఇటీవల వచ్చిన ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లోనూ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఎక్కువ మున్సిపాలిటీలు గెలిచే అవకాశముందని తేలినట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. కాంగ్రెస్ గెలుస్తుందనుకున్న చాలా ప్రాంతాల్లో ఇప్పుడు బీఆర్ఎస్ పేరు వినిపిస్తున్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. దీంతో అధికార పార్టీ అప్రమత్తమైందన్న చర్చ నడుస్తున్నది. నిర్మల్ అర్బన్/భైంసా/ఖానాపూర్ టౌన్, జనవరి 30 : నిర్మల్ జిల్లాల్లోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో మూడో రోజూ నామినేషన్లు వెల్లువలా వచ్చాయి. శుక్రవారం రాత్రి వరకూ నామినేషన్ కేంద్రాలు అభ్యర్థులు, అనుచరులతో కిటకిటలాడాయి. నిర్మల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అభ్యర్థులకు బీ ఫారాలు అందించింది. మిగతా పార్టీల నేతలు బీ ఫాం లేకుండానే కొందరు నామినేషన్లను వేశారు. నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్మల్ పట్టణంలోని 42 వార్డులకు గాను తొలిరోజు 0, రెండో రోజూ 65 నామినేషన్లు, చివరి రోజు శుక్రవారం 260 నామినేషన్లు రాగా మొత్తం 365 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధి పనులపై అవగాహన

**నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు సన్మానం**

**కెరమెరి జనవరి 30 ప్రజా జ్యోతి:** శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు పంచాయితీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సమైక్య భవనాల అభివృద్ధి, ఇంటి పనులు, పారిశుధ్యం తదితర గ్రామపంచాయతీ అభివృద్ధి పనులను సమర్ధవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, ఎంపీఓ సాయిరాం, ఏపీఓ, ఏపీఎం అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



**టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ లతో కలిసి రామగుండం 41 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేసిన టిఆర్ఎస్ (డి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు**

**జనవరి 30, సిర్పూర్(టి)నియో జకవర్గం, ప్రజా జ్యోతి:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ పెద్దపల్లి అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 41 వ డివిజన్ నుండి కార్పొరేటర్ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం టిఆర్ఎస్(డి) పార్టీరాష్ట్రప్రధాన కార్యదర్శితోడేటి శంకర్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్,మున్సిపాల్ కార్పొరేటర్ 41వ డివిజన్ అభ్యర్థి టిఆర్ఎస్(డి) పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు లతో కలిసి మాట్లాడుతూ... పూలపాలక ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే అభ్యర్థులను తమ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల భారీలో నిలబెట్టడం జరిగిందని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి 41 వడివిజన్ కార్పొరేటర్గా గెలిపించు కోవాలని అన్నారు.ప్రశ్నించే గొంతు కలను కార్పొరేటర్లుగా మేయర్లుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. లౌకిక భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రజలముందుఉన్న తక్షణ కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు నాయకులు మామిడిపల్లి శ్రీనివాస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుముల్ల మల్లయ్య, కండె కుమార్ ,వాసంపల్లి సంపత్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు

# ఆనందమే..జీవిత గమ్య పయనం!దేవుడి కృపతో అంతా సుఖ మయమే

**జాతరకు వచ్చు దారి రూట్లు:పోలీసువారి విజ్ఞప్తి**



**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రహదారులను మళ్లించినట్లు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎస్పీ నితికా పంత్ ప్రకటనలో తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు ఈ మార్గాలను గమనించి సహకరించాలన్నారు. తాండూర్, బెల్లంపల్లి, మంచిర్యాల వైపు నుంచి వచ్చే ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు రెబ్బెన ప్లైఓవర్ మీదుగా వెళ్లి, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలోని సింగిల్ గూడ రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జ్ ద్వారా సింగిల్ గూడగంగాపూర్ గ్రామం మీదుగా జాతరకు చేరాలి, కార్లు, బస్సులు రెబ్బెన బస్ స్టేషన్ వద్ద యూ-టర్న్ తీసుకుని రైల్వే గేట్ ద్వారా జాతరకు వెళ్లాలి,ఆసిఫాబాద్ వైపు నుంచి వచ్చే ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు సింగిల్ గూడ రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జ్ ద్వారా గంగాపూర్ గ్రామం మీదుగా వెళ్లాలి, కార్లు, బస్సులు రెబ్బెనలోని గంగాపూర్ రైల్వే గేట్ ద్వారానే జాతరకు వెళ్లాలి, జాతర నుంచి బయటకు వెళ్లే వాహనాలు గంగాపూర్ న్యూ ఆర్చ్ నుంచి వెంచర్ మార్గం న్యూ రోడ్ ద్వారా పల్లవి బ్రిడ్జి మీదుగా వెళ్లాలి,గంగాపూర్ కమాన్ నుంచి ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు అనుమతి నిషేధం, ఆసిఫాబాద్ వైపు వెళ్లే అన్ని వాహనాలకు గోలేటి క్రాస్ రోడ్ వద్ద యూ-టర్న్ సౌకర్యం కల్పించినట్లు పోలీసులు పేర్కొన్నారు. భక్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి జాతర ఎల్లవేళలా,సుఖసంతోషాలతో జాతర ఉత్సాహాన్ని తిలకించి,ఆ దైవ కృపకు ఆప్తులు అవుతూ దైవ చింతనతో మొదలుకుని గమ్యాన్ని చిక్కుల్లో పడకుండా చేరుకోవాలని పలువురు భక్తులు ఆకాంక్షించారు.భక్తులు, ప్రజానీకం అందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి,రూటు మ్యాప్ ని విడుదల చేశారు.

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ... తాజా మేకల పోశక్క. మాజీమేకల ప్రసాద్ సర్పంచులు...

**చింతలమానేపల్లి:జనవరి 30,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** కొమరంభీమ్ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండల కేంద్రంలో తాజా మాజీ చింతల మానేపల్లిమేకల పోషక్క, సర్పంచ్ మేకల ప్రసాద్ ఆధ్వర్యంలో 8వ వార్డు మెంబర్ గా ఎన్నికైన జాడి జయసుధ - దివాకర్ వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్, కిట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పుంజారి సాయి, మేకల సతీష్, పుంజారి సతీష్, చప్లే అంజన్న, టోమ్ బిరే మనోహర్, సంజీవ్, కొండపల్లి సుధాకర్, లోకోండి నవీన్, దుర్గం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని తాహసిల్దార్ రామ్మోహన్ రావు కు వినతి పత్రం

**జనవరి 30, సిర్పూర్ (టి) కాన్స్టెన్సీ , ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలం మూగవెల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ రామ్మోహన్ రావు కు సర్పంచ్ కొడప శంకర్ ఉప సర్పంచ్ ఆలం సీతారాం మాజీ సర్పంచ్ లక్ష్మితో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీర మాట్లాడుతూ.. ధరణి అమల్లోకి వచ్చిన తర్వాత అమాయక గిరిజనుల భూముల ను ధరణిలో సుగులను ఆసరా చేసుకొని దళారులు ఇబ్బంది పెడుతూ దశాబ్దాలుగా సాగు చేస్తున్న కాస్తుదారులకు మోసం చేసి భూములను కబ్జా చేసి విక్రయాలు చేసినట్లుగా తెలిపారు. వీటి నుండి ప్రజలకు మేలు చేయడాని కి ఉపయోగకరంగా నూతన చౌక ధరల దుకాణ భవనాన్ని నిర్మించు కొనుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటా యించాలని అన్నారు.పైన తెలిపిన సమస్య విషయాలను పురస్కరించుకొని తమరితో మనవి చేస్తూ వినతి పత్రం రూపంలో సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నాయబ్ తహసిల్దార్ భీమ్లా నాయక్ చేతులమీదుగా గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారుల కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

# పారిశుద్ధ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ వినేష్



**నేరడిగొండ జనవరి 30( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని బోరిగాం గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం బోరిగాం గ్రామంలో మురుగు కాలువల పూడికతీత పనులను సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పూడిక కారణంగా మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి పెరిగే ప్రమాదం ఉందని గుర్తించి, యుద్ధప్రాతిపదికన పారిశుధ్య పనులను చేపట్టించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోతే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, అందుకే ప్రతి వీధిలో శుభ్రత పనులు చేపడుతున్నామని చెప్పారు. గ్రామస్తులు కూడా ఇళ్ల నుంచి వచ్చే చెత్తను కాలువల్లో వేయకుండా సహకరించాలని కోరారు. పూడికతీత పనులు పూర్తికావడంతో గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడిందని గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకుడు చవాన్ పండిత్ పాల్గొన్నారు.

# బాధ్యతగా ఓటర్లతో మెలిగి గెలుపు బాటగా ప్రచారం చేసుకోవాలి

**ఖానాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించిన : ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జనవరి 30 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను భ్రమలతో కాకుండా బాధ్యతగా ప్రవర్తించి ఆకట్టుకొని గెలవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ మున్సిపాలిటీ కి చెందిన 12 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను శుక్రవారం సాయంత్రం ప్రకటించారు ఒకటో వార్డు కౌన్సిలర్ గా గొర్రె తిరుమల గంగాధర్, రెండవ వార్డు ద్యావతి రాజేశ్వర్ మూడవ వార్డుకు జన్నారం విజయలక్ష్మి శంకర్ నాలుగో వార్డ్ కు కస్తూరి మహేష్ (చాయ్వాలా) ఐదవ వార్డ్ కు నేత పవిత్ర శ్యామ్ 6వార్డ్ అఫ్రిన్ ఖానం అమనూల్లా ఖాన్ ఏడవ వాడు పోలంపల్లి రమేష్ (నిమ్మల) ఎనిమిదవవార్డ్ కు ఇస్మాత్ జహా షౌకత్ పాషా 9వ వార్డుకు చింతపండు లక్ష్మీ పదో వార్డు కుతొంటి రాధ శ్రీనివాస్, 11వ వార్డు చిన్నం సత్యనారాయణ( రాజురా సత్యం) 12 వార్డుకు లౌడియ లాలు నాయక్ లను ఎంపిక చేసాం అని ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో స్పష్టం చేసాం కౌన్సిలర్లు అంతా గెలిచాకే సమిష్టిగా చైర్మన్ నిర్ణయం తీసుకుంటాంలిలి ప్రస్తుతం జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్లను తప్ప చైర్మన్ అభ్యర్థిగాఎవరిని ప్రకటించలేదని ప్రచారంలో అభ్యర్థులు చైర్మన్ అభ్యర్థులని చెప్పుకుంటే వ్యక్తిగతమని ఓటింగ్ పూర్తయి కౌన్సిలర్లంతా గెలిచాకే ఖానాపూర్ పట్టణంలోనే అన్ని కుల సంఘాలతో చర్చించి సమిష్టి నిర్ణయం తీసుకొని చైర్మన్ను ప్రకటిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్పష్టం చేశారు

## తిరుపల్లి గ్రామంలో నర్సరీని పర్యవేక్షించిన ఎంపీడీవో రాధా రాథోడ్

**లక్ష్మణ చాంద, జనవరి 30 (ప్రజా జ్యోతి) నా:** మండలంలోని తిరుపల్లి గ్రామంలో ని నర్సరీని శుక్రవారం రోజున ఎంపీడీవో రాధా రాథోడ్ పర్యవేక్షించారు. నర్సరీలో గ్రామస్తులకు రైతులకు ఉపయోగపడే నాణ్యమైన పండ్ల మొక్కలను, ఔషధ మొక్కలను నాటి వారికి అందించాలని సూచించారు. ప్రతిరోజు మొక్కలకు నీటిని అందించాలని వన సంరక్షకునికి, పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిరిజ రవి, ఉప సర్పంచ్ ప్రవీణ్, పంచాయతీ సెక్రెటరీ వీణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఖానాపూర్ మున్సిపాలిటీలో 12 వార్డులకు 102 నామినేషన్లు

**ఖానాపూర్ జనవరి 30 (ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో గల 12మంది కౌన్సిలర్లకు చివరి రోజైన శుక్రవారం 102 వివిధ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్టు ఎన్నికల పర్యవేక్షకులు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ప్రకటనలో తెలిపారు పార్టీల వారీగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది బిజెపి 25 టీఆర్ఎస్ 30 బి ఎస్ పి 2 ఎంఐఎం2 స్వతంత్ర అభ్యర్థులు 23 మొత్తం 102 నామినేషన్లు దాఖలు అయ్యాయని నామినేషన్ ప్రక్రియ ముగిసిందనితెలిపారు

## చిన్నారి జన్మదిన వేడుకలో బోథ్ ఎమ్మెల్యే

**నేరడిగొండ జనవరి 30(ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన సుధీర్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలు నిర్మల్ పట్టణంలోని ఆలివ్ బ్యాంక్వేట్ హాలులో ఘనంగా జరిగింది. ఇట్టి జన్మదిన వేడుకకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి చిన్నారిని ఆశీర్వదించారు. వీరి వెంట నేరడిగొండ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్ల అక్రమాలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్

**అక్రమాలు జరగలేదని గ్రామ స్తుల స్పష్టం**

**ఆదిలాబాద్ బ్యూరో,జనవరి 30, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇళ్ల అక్రమాలలో పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇం దిరమ్మ ఇళ్లలో ఇలాంటి అక్ర మాలు చోటు చేసుకోలేదని గ్రా మస్తులు స్పష్టం చేశారు. నా ర్నూర్ మండలం లోకారి (కె) గ్రామ పంచాయతీలో ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఇళ్ల నిర్మాణంలో ఎదురవు తున్న సమస్యలు, అధికారుల తీరుపై లబ్ధిదారుల నుండి వివ రాలను సేకరించారు.ఇటీవల నార్నూర్ మండలంలో ఏఈ (హౌసింగ్) ఒకరు లంచం తీ సుకుంటూ ఏసీబీకి పట్టుబడిన నేపథ్యంలో, సదరు అధికారి గ తంలో ఈ ప్రాంతంలో పని చే సినందున ఇక్కడి లబ్ధిదారుల ను ఆయన విచారించారు. ఇళ్ల మంజూరులో కానీ, బిల్లుల చె ల్లింపులో కానీ ఎవరైనా డబ్బు లు డిమాండ్ చేశారా? ఇసుక సరఫరాలో ఏమైనా ఇబ్బందు లు ఉన్నాయా? అని ఆరా తీ శారు. దీనిపై లబ్ధిదారులు స్పం దిస్తూ, తమ వద్ద ఎవరూ డ బ్బులు ఆశించలేదని, పనులు సజావుగానే సాగుతున్నాయని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ శ్రీ నివాస్, హౌసింగ్ ఏఈ గణేష్ ఇతర ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి పై అవగాహన సదస్సు

**నేరడిగొండ జనవరి 30( ప్రజాజ్యోతి):** మండలంలో కుష్ఠు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం కుష్ఠు వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డా. ఎన్.టి. రమణ నేరడిగొండ మండల కేంద్రంలో ఉన్న నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) ను సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగులకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స పొందితే శాశ్వతంగా నయమవుతుందని డా. ఎన్.టి. రమణ తెలిపారు. వ్యాధిపై ఉన్న అపోహలు, భయాలు కారణంగా బాధితులు సమాజంలో వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుష్ఠు వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలు, మందుల ప్రాముఖ్యత వంటి అంశాలపై రోగులకు వివరించారు. అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కుష్ఠు వ్యాధి శాపం కాదని, అంటువ్యాధి కాదని, శాస్త్రీయంగా నిర్ధారించబడిన సాధారణ వ్యాధి మాత్రమేనని తెలిపారు. బాధితుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని, సమాజం సహకరించినప్పుడే కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, రోగులు పాల్గొన్నారు.



# మారు మూల గ్రామ బి.టి రోడ్డు పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 30,( ప్రజా జ్యోతి):** ఝరి నుండి కుండీ కొలాంగూ డ వరకు 5.13 కిలోమీటర్లు 6.22 కోట్లతో మంజూరైన బిటి రోడ్డు ను శుక్రవారం గాది గూడ మండలం కుండి గ్రామంలో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలిం చారు. ఈ సందర్భంగా అధికా రులకు, కాంట్రాక్టర్ కు పలుసూ చనలు చేశారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ కౌన్సిలిటి మాని టర్ అధికారి హనుమంత్ రా వు, జెఇ లింగన్న, రోడ్డు కాంట్రా క్టర్ ముంతాజ్, ఎంపీడీఓ శ్రీని వాస్, మండల తహసీల్దార్ స త్యనారాయణ రెడ్డి, మాజీ వై స్ ఎంపీపీ మారశ్వనే యోగేష్, ఆయా గ్రామాల సర్పంచ్ లు క న్నుబాయి, పూసం బాధిరావ్, చంద్రకళ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోష్ పెంచుతున్న మున్సిపల్ ఎన్నికలు



బీజేపీ లో వరుస చేరికలు



**నిర్మల్, జనవరి 30 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు కందుల హరీష్ బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు సుమారు 200కు పైగా యువకులు, మహిళలు బీజేపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య , మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి , సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీ నామినేషన్లు అభ్యర్థుల కప్పగంతులు

**ఖానాపూర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ లో కప్పగంతులు అభ్యర్థులు చేస్తున్నారు ఇది చూసి ప్రజలు నిన్న మొన్న ఆ పార్టీ అంటూ ఇవాళ ఏంది అని ఆశ్చర్యపోతున్నారు అన్నా.. నువ్వు ఏ పార్టీ... మొన్న పలానా పార్టీ గురించి చెప్పినావు.. ఇప్పుడు వేరే పార్టీ అంటున్నవ్...గిదేందే అన్న... ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో జరుగుతున్న వివిధ పార్టీ శ్రేణుల తీరు... ఇది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో జంపింగులు కొనసాగుతున్నాయి. ఆశించిన పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో టికెట్ రాకపోతే వెంటనే మరో పార్టీలోకి చేరిపోతున్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి పార్టీ శ్రేణులు అందులో నుంచి ఇందులోకి ఇందులో నుంచి అందులోకి చేరిపోతున్నారు. అప్పుడే పార్టీ మారిన వారికి కూడా టికెట్ ప్రకటించేస్తున్నారు.దీనితో కార్యకర్తల్లో నిరుత్సహం వ్యక్తం అవుతుంది. ఎలాగైనా కౌన్సిలర్ చేయాలనే పట్టుదలతో పార్టీ ఏదైనా చేరి టికెట్ తెచ్చుకుంటున్నారు. గత వారం రోజులుగా తర్జన బర్జనలో ఉన్న నాయకులు తమకు అనుకూలమైనా పార్టీలో చేరిపోయారు.

# మున్సిపల్ లో ఓటమి భయం తోనే కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆ ర్ కు నోటీసులు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 30, (ప్రజా జ్యోతి):** పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రె స్ కు తగిన గుణపాఠం చెప్పారని, మున్సిపల్ ఎన్నిక ల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకు లకు నోటీసులు జారీ చేస్తున్న దని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు.తెలంగాణ ఉద్యమనేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసు లు ఇవ్వడం పనికి మాలిన చ ర్య అని విమర్శించారు. దానికి నిరసనగా ఆదిలాబాద్ మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వ ర్యంలో నిరసన చేపట్టారు. రే వంత్ రెడ్డి దిష్టిబొమ్మను పార్టీ కార్యాలయం ముందు తగల బెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హె చ్చరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉ న్న కేసీఆర్ ను విచారణ పేరిట నోటీసులు ఇవ్వడం తెలం గా ణ ప్రజలను అవమానించినట్టే అని పేర్కొన్నారు. ప్రజల్లో పెరు గుతున్న వ్యతరేకతను తట్టుకో లేక కాంగ్రెస్ కక్ష సాధింపు చర్య లకు పాల్పడుతున్నదని విమ ర్శించారు. మచ్చ లేని నాయ కుడి పై బీజేపీ, కాంగ్రెస్ బురద జల్లే ప్రయత్నాలు మానుకోవా లి అని, కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలను ప్రజలు గమనిస్తు న్నారని హెచ్చరించారు.





# శబరి మాత ఆశ్రమానికి మైక్ సెట్ అందించిన ఆడే గజేందర్

**నేరడిగొండ జనవరి 30 ( ప్రజాజ్యోతి),:** బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో, బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామ శబరి మాత ఆశ్రమం అధ్యక్షులు జక్కుల గంగయ్య యాదవ్ ఆశ్రమానికి మైక్ సెట్ అందించాలని విజ్ఞప్తి చేయగా, ఆడే గజేందర్ తక్షణమే స్పందించి మైక్ సెట్ అందజేశారు. ఈ సహాయానికి ఆశ్రమ నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ నేను శబరిమాత భక్తుడినే అమ్మ ఆశీర్వాదాలు అందరిపై ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గిర్నూర్ గ్రామ ఉప సర్పంచ్ గొల్లెన రాజేందర్, కాండ్లి సర్పంచ్ అనిత రాంకిషన్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లెపూల నారాయణ, దిలీప్, ఎస్టీ సెల్ అధ్యక్షులు జాధవ్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్ అవార్డు గ్రహీత కు సన్మానం

**మమడ జనవరి 31 (ప్రజా జ్యోతి):** మమడ: నిర్మల్ జిల్లాలోని మామడ మండలం కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో లో విధులు నిర్వహిస్తున్న యం. ఆర్ .వో.శ్రీనివాస్ రావు కు77 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవ ప్రశంసాపత్రం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ అందచేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో మమడ మండల బిజెపి నాయకులు శాలువాతో సన్మానం చేసి, మిఠాయి తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మామడ మండల బిజెపి నాయకులు ఉన్నారు.

# సమయస్ఫూర్తి చూపిన పోలీస్ కానిస్టేబుల్

**కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ**

**నిర్మల్, జనవరి 30 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్. కానిస్టేబుల్ సమయస్ఫూర్తిని అభినందించిన జిల్లా ఎస్పీ. భార్యాభర్తలు బైక్‌పై పోలీస్ పంపు వద్ద పెట్రోల్ కోసం వచ్చారు. పెట్రోల్ పోయించుకున్న అనంతరం, ఆ వ్యక్తికి అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో బైక్‌పై నుండి కింద పడిపోయారు.అదే సమయంలో డ్యూటీలో ఉన్న నవీన్ అనే పోలీస్ కానిస్టేబుల్ అప్రమత్తమై, ఎటువంటి ఆలస్యం చేయకుండా తక్షణమే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేసి ప్రథమ చికిత్స అందించారు. కానిస్టేబుల్ నవీన్ చూపిన సమయస్ఫూర్తి, ధైర్యం, మానవత్వం వలన ఆ వ్యక్తి ప్రాణాలు నిలబడ్డాయి. తర్వాత ఆ వ్యక్తిని వెంటనే మరో వాహనం ద్వారా సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.ఈ సందర్భంగా, విధిలో అప్రమత్తంగా కానిస్టేబుల్ నవీన్ చేసిన సేవలను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, పలువురు అభినందించారు.

